పత్రికాప్రకటన కాకినాడ, జూలై 26, 2018.

జిల్లాలోని ప్రభుత్వాసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలక్టర్ డా. ఎ.మల్లిఖార్జున వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని ఆదేశించారు.

గురువారంనాడు కాకినాడ కలక్టరేట్‌కోర్టు హాలులో వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు కాయకల్ప అవార్డులను జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున బహుకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లాలో స్వఛ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులలో పరిశుభ్రత, అంటు వ్యాధులు సోకకుండా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే ఆసుపత్రులకు ప్రభుత్వం కాయకల్ప అవార్డులు అందజేసిందని వీరు మరింత మెరుగైన సేవలు అందజేసి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. 2017-18 సంవత్సరంకుగాను సిహెచ్‌సి, పిహెచ్‌సీలలో పరిశుభ్రత పాటించి రోగులకు అంటు వ్యాధులు రాకుండా ఉత్తమమైన సేవలు అందజేసారని, ఇందుకుగాను జిల్లాలో 3 సిహెచ్‌సీలకు, 5 పిహెచ్‌లకు నగదు పురస్కారంతో పాటు మోమెంటోలను అందజేశారన్నారు. ఆసుపత్రిలో ప్రసవమైన బాలింతలకు తల్లి పాలు తాగించడం వారికి నేర్పించాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవమైన బాలింతలు పసిపిల్లల పెంపకం, తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రులు పరిశుభ్రంగా ఉంచినందుకు వారిని ప్రోత్సహించడానికి మోమెంటోలు అందజేయడం జరిగిందని, ఇది శుభ్రతకు నిదర్శనమన్నారు. ఈ ఆవార్డులను పొందిన ఆసుపత్రులను ఆదర్శంగా తీసుకుని , మిగిలిన పిహెచ్‌సి, సిహెచ్‌సీలు పరిశుభ్రంగా అవార్డులు అందుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రులలో సౌకర్యాలు పెంచడానికి దాతలను ప్రోత్సహించాలన్నారు. 2017-18 సంవత్సరానికి గాను అడ్డతీగల సిహెచ్‌సీకి మొదటి బహుమతిగా 5 లక్షల రూపాయలు, పి.గన్నవరం సిహెచ్‌సీకి ద్వితీయ బహుమతిగా 2 లక్షల రూపాయలు, మండపేట సిహెచ్‌సీకి తృతీయ బహుమతిగా లక్ష రూపాయలు మోమెంటోలను జాయింట్ కలక్టర్ ఆయా వైద్యాధికారులకు అందజేశారు. వేళంగి, లక్కవరం పిహెచ్‌సీలకు మొదటి బహుమతిగా 50 చొప్పున, గాడిమొగ పిహెచ్‌కి 50వేలు, లూటుకూరు పిహెచ్‌సీ 50 వేలు, గెద్దనాపల్లి పిహెచ్‌సీకి 50 వేల రూపాయలు నగదు పురస్కారం కమాండేషన్ సర్టిఫికెట్‌లు సంబంధిత వైద్యాధికారులకు జేసి అందజేశారు. ఆయా పిహెచ్‌సి, సిహెచ్‌సి వైద్యాధికారులు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, బహుమతి మంచి సేవనంద జేసినందుకు వచ్చిందని, ఈ బహుమతి అందరకీ వర్తిస్తుందని మిగిలిన వారికి చెప్పి ప్రోత్సహించాలని, తద్వారా వారు ఇంకా మెరుగైన సేవలు అందజేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఓ, డిసిహెచ్‌ఎస్, రాజమహేంద్రవరం డా.టి.రమేష్ కిషోర్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ నిర్వహించిన సర్వేలో మొట్టమొదటిగా రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వాసుపత్రికి కాయకల్ప అవార్డు సాధించడం జరిగిందని తదుపరి జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమికఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన సర్వేలో పారిశుధ్యం, ఆసుపత్రి నిర్వహణ, వ్యాధుల నిర్ధారణ, ప్రజలకు వైద్య సేవలు అందించడం వంటి తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకుని జిల్లాలోని 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలలో 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కాయకల్ప అవార్డులు జాతీయ ఆరోగ్య మిషన్ ప్రకటించిందని తెలిపారు. ఈ అవార్డులు పొందిన సిహెచ్‌సీలకు నగదు బహుమతిగా 5 లక్షలు, 2 లక్షలు, ఒక లక్ష రూపాలు నగదు బహుమతిగా అందజేయడం జరిగిందని అలాగే 5 పిహెచ్‌సీలకు 50 వేల రూపాయాల రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంమలో ఎమ్‌హెచ్‌ఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కేశవ ప్రసాద్, ఆర్‌బిఎస్‌కె జిల్లా కోఆర్డినేటర్ డా.రాజేశ్వరి, డిపిఓ మహేష్, జిల్లా క్వాలిటీ అధికారి ఎస్.సుధాలలిత, క్వాలిటీ మేనేజర్ ఎ.సురేష్‌బాబు, వివిధ సిహెచ్‌సీలు, పిహెచ్‌సీల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )